

పెద్దగట్టు లింగమంతుల స్వామి వారిని దర్శించుకునేందుకు క్యూలైన్లో నిల్చున్న భక్తులు



బలి ఇచ్చేందుకు మేకలను తీసుకువస్తున్న భక్తులు



పెద్దగట్టు ఆలయంలో పూజలు చేస్తున్న ఎంపీ ఈటల



జాతరలో చెత్త సేకరించి ట్రాక్టర్లో వేస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది



లింగమయ్యను వేడుకుంటున్న భక్తులు



జాతరను పర్యవేక్షిస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్



రింగ్ వేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న భక్తులు



పెద్దగట్టుకు గంపలు, బోనాలతో వస్తున్న భక్తులు

క్లుప్తంగా

సర్వేకు సహకరించాలి

సూర్యాపేట: రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సమగ్ర కుటుంబ సర్వేను తిరిగి ఈ నెల 28 వరకు పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సెంటర్లలో నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ సోమవారం తెలిపారు. రీ సర్వేలో భాగంగా గతంలో సర్వే చేయించుకోని వారు తమ పూర్తి వివరాలను తెలిపి రీ సర్వేలో నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తు ఫారాలు ప్రజాపాలన సెంటర్లలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సెంటర్‌కు రాలేని వారు దరఖాస్తు డౌన్‌లోడ్ చేసుకొని పూర్తి వివరాలు సమగ్రంగా నింపి పంపించవచ్చని పేర్కొన్నారు. మున్సిపల్ టోల్ ఫ్రీ నంబర్ 63009 58526కు తమ వివరాలు తెలిపి నమోదు చేసుకోవాలని, సర్వే ఫారాలు నింపి సర్వేకు సహకరించాలని కోరారు.

అదనపు ఎస్పీకి సతీ వియోగం

సూర్యాపేట : అదనపు ఎస్పీ మేకా నాగేశ్వర రావు సతీమణి నూతన్ ఫ్లవర్ సోమవారం సాయంత్రం ఎల్‌బీ నగర్ కామినేని ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. ఆమె గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం కన్నుమూశారు. ఆమె భౌతిక కాయం సందర్శనార్థం మన్సురాబాద్‌లోని ఆమె నివాసంలో ఉంచారు. మంగళవారం ఉదయం సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లోని క్రిస్టియన్ సెమిటరీలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

పంటపొలాలను రక్షించాలి



సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేస్తున్న ముకుందాపురం రైతులు

మద్దిరాల : పొట్టకొచ్చిన వరిచేలు ఎండిపోతున్నాయని, చెరువుల తూముల ద్వారా నీటిని విడుదల చేసి పంటలను రక్షించాలని మద్దిరాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామానికి చెందిన రైతులు కోరారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఉప్పలయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో చెరువు అలుగు నీటి ద్వారా పొలాలు పారేవని కానీ అలుగు నీరు బంద్ కావడంతో పొలాలు ఎండిపోతున్నాయని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో రైతులు పగిళ్ల చిన్న వెంకన్న, చాట్ల వెంకన్న, సోమయ్య, మురళి, పులుగుజ్జ లక్ష్మయ్య, వీరన్న, భాస్కర్, వెంకటమ్మ, నర్సమ్మ, యల్లమ్మ, తదితరులున్నారు.

ఆర్థికసాయం అందజేత

నాగారం: మండల పరిధిలోని శాంతినగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్.కమాల్ మాతృమూర్తి షేక్. హుస్సేన్‌బి సోమవారం అనారోగ్యంతో మృతి చెందింది. స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదేశానుసారం బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, తాజా మాజీ జెడ్పీటీసీ కడియం ఇందిరాపరమేశ్వర్ రూ.5,000 ఆర్థికసాయం పంపించగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తొడుసు లింగయ్య, కన్నెబోయిన వెంకటభిక్షం, ఆకుల ప్రతాప్, షేక్ వలి, పొదిల లింగయ్య, మంగదుడ్ల దశరథ పాల్గొన్నారు.

నాగారం: మండల పరిధిలోని శాంతినగర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడు షేక్ మదార్ నాయనమ్మ షేక్ హుస్సేన్‌బి సోమవారం అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ బాధిత కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సాయం పంపించగా బీఆర్ఎస్ మండల నాయకుడు బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, గుండగాని అంబయ్యగౌడ్, పొదిల రమేష్, కూరం వెంకన్న, ఈదుల కిరణ్ పాల్గొన్నారు.

కారు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

చివ్వెంల: కారు ఢీకొని బైక్‌పై వెళ్తున్న గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన చివ్వెంల మండలం ఐలాపురం గ్రామ శివారులో ఆదివారం అర్ధరాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం వైపు నుంచి హైదరాబాద్ వైపు బైక్‌పై వెళ్తున్న గుర్తుతెలియని వ్యక్తిని సూర్యాపేట–ఖమ్మం రహదారిపై చివ్వెంల మండలం ఐలాపురం గ్రామ శివారులో కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. ఎస్ఐ మహేశ్వర్ కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట జనరల్ ఆస్పత్రికి తరలించారు.

రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

పెన్‌పహాడ్: గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అనంతారం క్రాస్ రోడ్డు సమీపంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట రూరల్ పరిధిలోని ఇమాంపేట గ్రామానికి చెందిన మొండికత్తి మల్లేష్ (32) తన స్వగ్రామం నుంచి పెన్‌పహాడ్ మండల కేంద్రం వైపు తన వాహనంపై వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో మల్లేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని స్టేషన్ హౌస్ ఆఫీసర్ మురళీధర్‌రెడ్డి తెలిపారు.

పశు వైద్యశాలలో కొరవడిన వసతులు

- భవన నిర్మాణం జరిగి రెండేళ్లయినా విద్యుత్ సౌకర్యం కరువు
- కంపచెట్లతో నిండిపోయిన వైద్యశాల ఆవరణ



పశువైద్యశాల భవనం



పగిలిపోయిన కిటికీ

అర్వపల్లి: మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలోని పశువైద్యశాల భవనంలో కనీస వసతులు కొరవడ్డాయి. ఈ భవనం నిర్మించి రెండేళ్లు దాటింది. ప్రస్తుతం ఈ భవనంలోనే పశువైద్యశాలను కొనసాగిస్తున్నారు. అయితే భవన నిర్మాణ పనులు కూడా అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఈ వైద్యశాలకు రెండేళ్ల నుంచి విద్యుత్ సౌకర్యం లేదు. దీంతో పశువులకు వచ్చే మందులు భద్రపర్చడం ఇబ్బందిగా మారింది. కొన్ని మందులను తప్పనిసరిగా ఫ్రిడ్జిలో భద్రపర్చాల్సి ఉంటుంది. కానీ ఇంతవరకు ఆస్పత్రికి విద్యుత్ సౌకర్యం కల్పించలేదు. భవనం కిటికీల అద్దాలు అప్పుడే పగిలిపోయాయి. నీటి ట్యాంకు ఊడిపోయింది.

ఆస్పత్రి పరిధిలో 10 గ్రామ పంచాయతీలు

ఈ ఆస్పత్రి పరిధిలో 10 గ్రామ పంచాయతీలు, 5 ఆవాస గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల పరిధిలో 2వేల పశువులు, 3 వేల జీవాలు ఉన్నాయి. వీటికి ప్రతిరోజు ఈ ఆస్పత్రి ద్వారానే వైద్యసేవలు అందాల్సి ఉంది. కాగా సుమారు రూ.20 లక్షలు వెచ్చించి భవనం నిర్మించినా కనీస వసతులు కొరవడటంతో రైతులు ఇక్కట్ల పాలవుతున్నారు. అలాగే ఈ ఆస్పత్రికి ముందు ఏర్పాటు చేసిన ప్రహరీ గేట్లు విరిగిపోయాయి. ఆస్పత్రికి చుట్టూ పూర్తి స్థాయిలో ప్రహరీ నిర్మించాల్సి ఉంది. ఆస్పత్రి ఆవరణ కంపచెట్లతో నిండిపోయింది.

అన్ని వసతులు కల్పించాలి



మా గ్రామంలో పశువైద్యశాలకు సొంతభవన నిర్మాణం చేపట్టినప్పటికి కనీస వసతులు లేవు. ఆస్పత్రికి విద్యుత్ సౌకర్యం కల్పించాల్సి. నీటి వసతిని ఏర్పాటు చేయాలి. ప్రహరీ నిర్మించి గేట్లు ఏర్పాటుచేయాలి. భవనంలో తగిన ఫర్నీచర్ ఉంచాలి. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పశువైద్యసేవలు అందించాలి.

– ఎల్లెంల అవిలయ్య, రైతు, తిమ్మాపురం

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా



తిమ్మాపురం పశువైద్యశాలలో నెలకొన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా. భవన నిర్మాణం జరిగినప్పుడు కొన్ని వసతులు కల్పించాల్సి ఉంది. ప్రస్తుతం నీటి ట్యాంకు ఊడిపోవడంతో నీటి సమస్య ఏర్పడుతుంది. ముఖ్యంగా ప్రహరీ లేక ఆకతాయిలు లోపటికి వచ్చి భవనం అద్దాలను పగులగొట్టారు. ప్రహరీ నిర్మాణం, గేట్ల ఏర్పాటుకు నిధుల కోసం ప్రతిపాదనలు పంపిస్తాం.

– అర్జున్, మండల పశువైద్యాధికారి

బీజేపీ అధికారంలోకి వస్తే అన్ని వసతులు కల్పిస్తాం



మాట్లాడుతున్న ఈటల రాజేందర్

చివ్వెంల: రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే పెద్దగట్టు జాతరలో అన్ని వసతులు కల్పిస్తామని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం చివ్వెంల మండల పరిధిలోని దురాజ్‌పల్లి గ్రామ శివారులో శ్రీలింగమంతులస్వామి పెద్దగట్టును ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, జటంగి సురేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఈటల

సూర్యాపేట : జిల్లాకేంద్రంలో జరిగిన నల్లగొండ–వరంగల్– ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సరస్వతి విద్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి, నివేదితా రెడ్డి, చల్ల శ్రీలత రెడ్డి, నాగం వర్షిత్ రెడ్డి, బొబ్బ భాగ్యరెడ్డి పాల్గొన్నారు.

అమెరికా సామ్రాజ్యవాదానికి కొమ్ముకాస్తున్న మోదీ



వాణిజ్యభవన్ సెంటర్‌లో నిరసన తెలుపుతున్న బొమ్మిడి లక్ష్మీనారాయణ తదితరులు

సూర్యాపేట: అమెరికా సామ్రాజ్యవాదానికి ప్రధాని నరేంద్రమోదీ కొమ్ము కాస్తున్నాడని సీపీఎం వాణిజ్య భవన్ కార్యదర్శి బొమ్మిడి లక్ష్మీనారాయణ అన్నారు. అమెరికా నుంచి భారతీయులకు బేడీలు వేసి పంపడాన్ని ఆయన తీవ్రంగా ఖండిస్తూ సోమవారం స్థానిక వాణిజ్య భవన్ సెంటర్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశ సౌభ్రాతృత్వాన్ని కాపాడుతామంటున్న మోదీ మతోన్మాద విధానాలను అవలంబిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి గోగుల సురేష్, చిత్రం భద్రమ్మ, బందు రుద్రమ్మ, గోగుల జ్యోతి, తండు ధనలక్ష్మి, నరేంద్రుణి విద్యాసాగర్, దుబ్బాక నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా పొన్నోత్సవం



పొన్నోత్సవ ఊరేగింపు

అర్వపల్లి: అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం అర్ధరాత్రి పొన్నోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కొలనులో గోపికలు స్నానమాచరిస్తుండగా కృష్ణుడు వారి కోకలను (చీరలు) దొంగిలించుకుపోయిన సన్నివేశాన్ని అర్చకులు రక్తికట్టించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పొన్నచెట్టుపై ఉంచి తొలుత ఆలయ మాడ వీధుల్లో ప్రదక్షిణలు చేశారు. కాగా.. నర్సింహస్వామి శ్రీకృష్ణావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, ఈఓ శ్రీనివాస్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసమూర్తి, అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, యోగానంద్‌దీక్షితులు, నర్సింహదీక్షితులు, మాజీ జడ్పీటీసీ అవిలయ్య, బైరబోయిన మహరాజు, సైదులు, రామలింగయ్య, కనుకు శ్రీనివాస్, ధర్మకర్తలు రాగి అనిల్, రేఖశ్రీధర్, కృష్ణమూర్తి, నిమ్మల కుమార్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మాదగాని విక్రమ్, శిగ శ్రీను పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న కళా ప్రదర్శనలు



కళాబృందాల ప్రదర్శన

భానుపురి (సూర్యాపేట): పెద్దగట్టు జాతరకు వచ్చే భక్తుల కోసం వివిధ రకాల కళాకారులు నిర్వహిస్తున్న కళా ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సమాచార పౌర సంబంధాల శాఖ చేపట్టే ఈ కార్యక్రమాలు జాతర జరిగే ఐదు రోజులపాటు జరగనున్నాయి.

వైభవంగా శ్రీలక్ష్మీతిరుపతమ్మగోపయ్య కల్యాణం



దేవతామూర్తుల విగ్రహాలను దేవాలయంలోకి తీసుకెళ్తున్న భక్తులు

పెన్‌పహాడ్: మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో శ్రీలక్ష్మీ తిరుపతమ్మగోపయ్య స్వాముల కల్యాణ మహోత్సవం సోమవారం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేదపండితులు భాస్కరశర్మ దేవతామూర్తుల విగ్రహాలను అలంకరించి మంత్రోచ్ఛరణల నడుమ కల్యాణం జరిపించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి–శ్రీలత దంపతులు, మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ రాజీవ్‌గాంధీ, ఎడ్ల వెంకట్‌రెడ్డి, వెన్న గోపిరెడ్డి, బిజిగ గోపి, జూలకంటి శ్రీనివాస్‌రెడ్డి, కీర్తి వెంకట్రావు, చింత రాంబాబు, గొట్టిపర్తి గోపయ్య, గోవిందు, రవీందర్‌రెడ్డి, సీతారాం, సొంటి శ్రీను, అనంతుల అంజయ్య, చాంద్‌పాషా, ఎర్ర గోపయ్య, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ టీచర్ లింగారెడ్డికి నివాళి



లింగారెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న జగదీష్‌రెడ్డి

ఆత్మకూర్(ఎస్)(సూర్యాపేట): మండల పరిధిలోని ఏనుబాముల గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు, పబ్లిక్ క్లబ్ మాజీ సభ్యుడు గుజ్జేటి లింగారెడ్డి (80) అనారోగ్యంతో ఆదివారం సాయంత్రం మృతిచెందాడు. ఆయన మృతదేహానికి సోమవారం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు జూలకంటి జీవన్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, గంపల సుందర్, మట్టపల్లి గురువయ్య, లింగయ్య, తిప్పిరెడ్డి ఉపేందర్ రెడ్డి, సుధీర్ రెడ్డి వెంకట్ రెడ్డి, గుజ్జేటి కాంత రెడ్డి, మల్లారెడ్డి, బొల్ల లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

పీఆర్‌టీయూలో చేరిక

పెన్‌పహాడ్: మండల పరిధిలోని తంగెళ్లగూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మేకల రాజశేఖర్ పీఆర్‌టీయూ టీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు తంగెళ్ల జితేందర్ రెడ్డి సమక్షంలో పీఆర్‌టీయూలో చేరారు. సోమవారం పట్టణంలోని పీఆర్‌టీయూ టీఎస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం మనదేనని పేర్కొన్నారు. సమావేశంలో పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంధాల్య వినోద్, నల్లా శ్రీనివాసులు, జ్యోతుల చంద్రశేఖర్, చింతరెడ్డి రామలింగారెడ్డి, జిల్లా ఎన్నికల కో ఆర్డినేటర్ కందుకూరు శివశంకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు సత్యనారాయణ, మల్లయ్య, తంగెళ్ల వాసుదేవరెడ్డి, షేక్ బషీర్, కృష్ణయ్య, దయాకర్, వెంకయ్యగౌడ్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ చేస్తున్న గౌడ సంఘం నాయకులు

తుంగతుర్తి: మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో కంఠమామహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి గౌడ సంఘం నాయకులు సోమవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు వర్దెల్లి లింగయ్య, వగలగాని లింగయ్య, వర్దెల్లి సత్యనారాయణ, గుండగాని సందీప్, వర్దెల్లి వీరభద్రం, వగలగాని దశరథ, భిక్షం, వర్దెల్లి శ్రీహరి, వగలగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీస్ కళాబృందం సభ్యులు

చివ్వెంల: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గిరిజన బాలికల కళాశాలలో సోమవారం సైబర్ నేరాలపట్ల విద్యార్థులకు పోలీస్ కళాబృందం సభ్యులు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఇంటర్‌నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సెల్‌ఫోన్లో వ్యక్తిగత వివరాలు ఎవరికీ చెప్పొద్దని సూచించారు. సైబర్ నేరాలపై 1930కు, వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఓ నాగలక్ష్మి, కళాబృందం సభ్యులు ఎల్లయ్య, గోపయ్య, గురులింగం, కృష్ణ, చారి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఆత్మకూర్(ఎస్)(సూర్యాపేట): రెండు బైకులు ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటన ఆత్మకూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 15న కోదాడ మండలం రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన కాకునూరి వెంకటరెడ్డి (39) తన కుమార్తె ఆత్మకూర్ మండల పరిధిలోని రామన్నగూడేనికి బైక్‌పై వచ్చి తిరిగి కోదాడ వెళ్తున్నాడు. ఈక్రమంలో మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొట్టడంతో వెంకటరెడ్డి తలకు బలమైన గాయాలయ్యాయి. సూర్యాపేట ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతిచెందాడు. సోమవారం మృతుడి కుమారుడు గోవర్ధన్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

ప్రజలు కేసీఆర్ పాలన కోరుకుంటున్నారు



ఆత్మకూర్(ఎస్): నెమ్మికల్లు దండు మైసమ్మ ఆలయ ఆవరణలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

సూర్యాపేటటౌన్: ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో విసిగిపోయారని, తిరిగి కేసీఆర్ పాలన రావాలని కోరుకుంటున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. కేసీఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం వద్ద కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, ప్రభాకర్ రెడ్డి, ఉప్పల ఆనంద్, జీడి భిక్షం, సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులు, పుట్టా కిషోర్, గండూరి కృపాకర్, కక్కిరేణి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరి (తుంగతుర్తి): వెలిశాలలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు



తుంగతుర్తిలోని అంబేద్కర్ భవన్ వద్ద కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు యుగేందర్



పెన్‌పహాడ్: సింగారెడ్డిపాలెంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మద్దిరాలలో కేసీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మొక్క నాటుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్ దంపతులు



నాగారం మండల కేంద్రంలోని ఎక్స్‌రోడ్డు వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేస్తున్న నాయకులు



అర్వపల్లిలో కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమేష్‌గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్